జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 12 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 9

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి నవంబర్ 11 ప్రజాజ్యోతి రైతులు తాము పండించిన వరి ధాన్యాన్నిప్రభుత్వకొనుగోలుకేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు బుధవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా కొనుగోలుకేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు అనంతరం ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రారంభించి రైతులకు ఎలాంటి

మిగతా 2 లో...

- హనుమాన్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్
- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది



గిరిజన తండాల రూపురేఖలు మార్చేందుకు రూ. కోటితో అభివృద్ధి పనులు

కొనరావుపేట, నవంబర్.11(ప్రజాజ్యోతి) అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామని ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్, వయో వృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కోనరావుపేట మండలం భూక్య రెడ్డి తండా లోని హనుమాన్ తండాలో కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, అభివృద్ధి పనులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం గిరిజన శాఖ ద్వారా సుమారు రూ.740 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలోని గిరిజన తండాలకు రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు రూ.100 కోట్ల నిధులు కేటాయించే దిశగా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. తొలివిడతలో సుమారు రూ.40 కోట్లతో వివిధ గ్రామాలు, గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. కథలాపూర్‌తో పాటు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని, టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులను నిర్ణీత గడువులో

మిగతా 2 లో...

చదువే విద్యార్థి ప్రగతికి ఆధారం



- విద్యార్థి దశ నుంచే ప్రణాళిక ప్రకారం అభ్యసించాలి
- ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ఎంపీహెచ్ఎస్ లో స్మార్ట్ క్లాస్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- జిల్లాలోని 20 పాఠశాలల్లో సీఎస్ఆర్ కింద హెచ్ డీ ఎఫ్ సీ ఆధ్వర్యంలో కోటి రూపాయలతో స్మార్ట్ క్లాస్ రూమ్ ల ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -11 (ప్రజాజ్యోతి) విద్యార్థి ప్రగతికి చదువే ఆధారంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 20 పాఠశాలల్లో హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద

మిగతా 2 లో...

రైతులకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం కార్యక్రమంలోరైతులకు ఎల్లవేళలా అందగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేసిరైతులమన్ననలుపొందాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ మేడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్, డైరెక్టర్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించి



అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు పుష్ప గుచ్ఛం అందజేసి ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.ఇప్పటికేరైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిగా ఉంటూ

మిగతా 2 లో...

డ్రగ్స్,ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి

- నిరంతరం పర్యవేక్షించాలి
- ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



గోదావరిఖని, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ర్యాగింగ్,డ్రగ్స్,గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాపై ఉన్న చట్టపరమైన నిబంధనలు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుదేశించి మాట్లాడారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం లేదా సాధారణ సేవ కాదన్నారు.ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలిచే అత్యంత బాధ్యతాయుతమైన,పవిత్రమైన వృత్తి అని అన్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్నప్రతి విద్యార్థి భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదగడంతో పాటు మంచి వ్యక్తిగా,బాధ్యతాయుతమైన పౌరుడిగా సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.తెల్లని యూనిఫాంలో క్రమశిక్షణతో హుందాగా కనిపిస్తున్న వైద్య విద్యార్థులను అభినందించారు. ఇందుకు కృషి చేస్తున్న

మిగతా 2 లో...

డ్రగ్స్,ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)

అధ్యాపక బృందాన్ని, కళాశాల యాజమాన్యాన్ని కూడా అభినందించారు. తాను బీహార్ నుంచి తమిళనాడులోని ఎన్ఐటీ తిరుచ్చిలో విద్యనభ్యసించేందుకు వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్న సీపీ,అక్కడ యాంటీ ర్యాగింగ్ కమిటీ హెడ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో విద్యార్థులు,అధ్యాపకుల సహకారంతో ర్యాగింగ్‌కు తావులేని సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ర్యాగింగ్ కంటే డ్రగ్స్ వ్యసనం యువత భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమని సీపీ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు.ఒక్కసారి మాదకద్రవ్యాలకు బానిసైతే వాటి నుంచి బయటపడటం ఎంతో కష్టమవుతుందని,డ్రగ్స్ వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు.గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల వినియోగం,నిల్వ,రవాణా,విక్రయాలకు సంబంధించి చట్టపరమైన చర్యలు,కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు.డ్రగ్స్ వినియోగం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసం,ఆరోగ్యం, వ్యక్తిగత జీవితం, కుటుంబ సంబంధాలు,భవిష్యత్ కెరీర్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు.కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,సిబ్బంది యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా హాస్టళ్లు, కళాశాల ప్రాంగణం,పార్కింగ్ ప్రాంతాలు,సాధారణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని సీపీ సూచించారు.డ్రగ్స్ వినియోగం లేదా సరఫరాకు ఎలాంటి అవకాశం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థుల భద్రత,ఆరోగ్యం,భవిష్యత్తు విషయంలో కళాశాల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు,ప్రిన్సిపాల్ దయాల్ సింగ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ ఎస్ఐ రమేశ్, ఆర్ఎస్ఐ ప్రవీణ్, వన్‌టౌన్ ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్, ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు, వార్డెన్ డాక్టర్ ఓబులేష్,మెడికోలు, ఇతర పోలీసు అధికారులు, కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులకు మార్కెట్‌లో మెరుగైన సేవలు అందిస్తూ వారి విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి–శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, గ్రామస్తులకు మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిపల్లి దేవానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి...)

ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ భీమా సంతోష్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి సర్పంచ్లు మెడిపెల్లి రాంరెడ్డి కాసారపు అరవింద్ గౌడ్ ఉప సర్పంచ్లు బుచ్చిరెడ్డి శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు రెవెల్లి సత్యనారాయణ గౌడ్ నేరెళ్ల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

గిరిజన తండాల రూపురేఖలు మార్చేందుకు రూ. కోటితో అభివృద్ధి పనులు





(మొదటి పేజీ తరువాయి...)

నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. గిరిజన తండాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 కుటుంబాలకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు 2029 నాటికి మరింత మంది పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు,సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. మహిళా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ గురుకులాలు, హాస్టళ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.. ఆయన సూచనల మేరకు గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజనులు, ఎస్సీలు, బీసీలు, మైనారిటీల అభివృద్ధి,విద్య,మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య, తహసిల్దార్ వర లక్ష్మి ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతి రెడ్డి జగన్ మోహన్ రెడ్డి,సర్పంచ్ నరేష్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ లు బొమ్మాన భాస్కర్ రావు,చేపూరి గంగాధర్,మండల అధ్యక్షులు మానుక సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి,ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగల్ విండో డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువే విద్యార్థి ప్రగతికి ఆధారం

(మొదటి పేజీ తరువాయి...)

(సీఎస్ఆర్) ఇటీవల స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ఎం పీ హెచ్ ఎస్ లో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బుధవారం హాజరై ప్రారంభించారు.జిల్లాలోని 20 పాఠశాలల్లో ఆయా పాఠశాలల్లో ఒక గదికి రంగులు వేసి..నాలుగు ఫ్యాన్లు, లైట్లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, 10 డెస్క్ లు, యూపీఎస్ లు కూడా ఏర్పాటు చేయించారు. జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ ఎంపీ హెచ్ఎస్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని తారాక రామ నగర్ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ , తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసన్ కాలనీ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల,గంభీరావుపేట మండలం లింగన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట ఎంపీపీఎస్, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ ఎంపీపీఎస్,ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఎంపీపీఎస్, చందుర్తి మండలం మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, చందుర్తి మండలం సనుగుల ఎంపీపీఎస్, వేములవాడ మండలం రుద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని ఎంపీపీఎస్, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ఎంపీపీఎస్, కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎంపీపీఎస్,రుద్రంగి ఎంపీపీఎస్‌లో ఆయా సౌకర్యాలు కల్పించారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో సౌకర్యాలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్పిటల్ లలో సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. పలు బ్యాంకుల ఆద్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద వసతులు కల్పిస్తున్నారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద 22 లక్షల రూపాయలతో విద్యార్థుల సౌకర్యార్థం 145 బెడ్స్, పరుపులు ఏర్పాటు చేయించారు. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆద్వర్యంలో కోటి రూపాయలతో స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయించారు. త్వరలో



జిల్లాలోని పలు ఆసుపత్రులు, అంగన్వాడీల్లో సీ ఎస్ ఆర్ కింద వసతుల కల్పన పనులు మొదలు కానున్నాయి. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వ్యక్తి వికాసం, అభివృద్ధికి చదువు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందని వివరించారు. ఎందరో ఆదర్శ వ్యక్తులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఏపీజే అబ్దుల్ కలాం వారి విద్యాభ్యాస కాలంలో ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారని, దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. అలాగే ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణమూర్తి భార్య సుధా మూర్తి విద్యాభ్యాసం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆదర్శమూర్తుల ఉన్నతమైన విలువలు, దేశానికి, సమాజానికి అందించిన సేవలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రణాళిక ప్రకారం చదవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తాము పుట్టిన ప్రాంతం, మాట్లాడే భాష, ఆర్థిక పరిస్థితి, కుటుంబ నేపథ్యం ఏవీ కూడా ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డు రావని, ప్రతిభ చూపేందుకు అడ్డంకులు కావని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించి మంచిగా చదివి తాము అనుకున్న ఉన్నత ఉద్యోగాలు, స్వయం ఉపాధి, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థితో మార్పు సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ సాగర్, తహసీల్దార్ మహేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్, హెచ్ డీ ఎఫ్ సీ బాధ్యులు శ్రావణ్ కుమార్, నాగేశ్వరరావు, కమలాకర్, మండల విద్యాధికారి దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్ ఎం మోతిలాల్, ఏఏపీసీ చైర్ పర్సన్ తిప్పవరం సుధ, హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి, వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి , దొంతినేని కళ్యాణి ఉన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్.. అభిమానుల్లో ఆనందం!

వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను వైద్యులు డిశ్చార్జ్ చేశారు. చికిత్స అనంతరం ఆయన క్షేమంగా తన నివాసానికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరో మూడువారాల సమయం పట్టవచ్చనివైద్యులుసూచించినట్లు తెలిసింది. తమ అభిమాన నాయకుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకోవడంతో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఆయన క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిద్దాం.



యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి





- ఎల్నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం.. రైతులకు అధికారుల సూచన
- సుద్దాల రైతువేదికలో యాసంగి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం

కోనరావుపేట, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

యాసంగి సీజన్‌లో ఎల్నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులు రైతులకు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ పంటల సాగు చేపట్టాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని రైతువేదికలో బుధవారం యాసంగి పంటల సాగు, ఎల్నినో ప్రభావం, నీటి సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాను న్న యాసంగి సీజన్‌లో డ్యామ్‌లు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గే అవకాశం ఉన్నందున సాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి రైతు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అధికారులు పేర్కొన్నారు. తక్కువ నీటితో పండించే శనగ, పెసర, బబ్బర, మినుము, ప్రొద్దుతిరుగుడు, కుసుమ, నువ్వు తదితర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరత సమస్యను కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల భూసారం కాపాడటంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

›» పంట వ్యర్థాలను కాల్చవద్దు.. నేల సారాన్ని కాపాడాలి

వరి కోతల అనంతరం మిగిలే పంట వ్యర్థాలు, వరి కొయ్యకాళ్లను పొలాల్లో కాల్చవద్దని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులకు నష్టం కలిగి భూసారం తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. పంట అవశేషాలను తగిన పద్ధతుల్లో నేలలో కలిపి భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు.

›» పశుగ్రాసం సాగు చేస్తే రూ.14 వేల ఆర్థిక ప్రోత్సాహకం

పశుసంపదకు అవసరమైన పశుగ్రాసం కొరత ఏర్పడకుండా రైతులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రైతులు ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేస్తే వీబీజీరామ్ జీ పథకం కింద రూ.14,000 ఆర్థిక ప్రోత్సాహకం రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సూచించారు.

›» జలసిరి పథకంతో నీటి సంరక్షణ నిర్మాణాలు

భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం లక్ష్యంగా జలసిరి నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. వీబీజీ రామ్ జీ పథకం కింద ఉపాధి కూలీల సహకారంతో రైతుల పొలాల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి రైతు నీటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. వాతావరణ మార్పులు, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలని, అధికారుల సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్, కుంటెల్లి నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన భాస్కర్ రావు, డైరెక్టర్ ఉప్పుల గంగయ్య, తహసీల్దార్ వరలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి, ఇరిగేషన్ శాఖ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈ, పశువైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శి, రజిత, వార్డు సభ్యులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్'పై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం

- కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయండి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీనివాసరావు



తిమ్మాపూర్ నవంబర్ 11 (ప్రజాజ్యోతి): –ఓటరు సమగ్ర సవరణ జాబితా పై కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం రోజున తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎస్ఎస్ఆర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ, బీజేపీని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక విదేశీ శక్తులతో చేతులు కలిపి పనికిమాలిన రాజకీయాలు చేస్తోందని శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయితుదుచుపెట్టుకుపోయిన కాంగ్రెస్, దిక్కుతోచని స్థితిలోనే బీజేపీపై చిల్లర రాజకీయాలతో బురదజల్లే కుట్రలు చేస్తోందన్నారు. దేశంలో అశాంతిని రేకెత్తించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు బుద్ధి చెప్పేందుకే ప్రజలు, యువత భాగస్వామ్యంతో కరీంనగర్‌లో ఈ మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, పార్టీ శ్రేణులంతా కష్టపడి కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాజకీయ ఉనికినికాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఎద్దేవా చేశారు. దేశంలో ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కి మనుగడ కష్టంగా మారిందని, అందుకే ప్రజల దృష్టిని మరలించడానికి రకరకాల డ్రామాలు ఆడుతోందన్నారు. కాంగ్రెస్ పనికిమాలిన రాజకీయాలు ప్రజలు గ్రహిస్తున్నారని , రాబోయే కాలంలో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్కు తీవ్ర గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపిజిల్లా కార్యవర్గ సభ్యులు.ముప్పరపు సంపత్ ,బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టె ముక్కుల తిరుపతి రెడ్డి,వేల్పుల ఓదేలు యాదవ్ ,బొనాల మోహన్,కొయ్యడ శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి శేఖర్ ,ఎర్రోజు లక్ష్మణ్ రాజేష్,ఎ.స్వామి,శ్రీను,జాడి రాజు,మహేందర్ రెడ్డి,రవికుమార్,ప్రణయ్, సుగుణాకర్, అజయ్ ,నరేష్, కామెరా వెంకటేష్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వడ్లు కొనుగోలు చేసి తీరుతాం

- పాక్స్ చైర్మన్ కోల రమేష్ , పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రామడుగు, నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతుల తిప్పలు తీరుస్తామని ప్యాక్స్ చైర్మన్ పూల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలంలోని వెదిర పందికుంటపల్లి, అవుదారుపల్లి, దేశరాజ్ పల్లి వెలిచాల గ్రామాలలో బుధవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కోల రమేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, తూకంలో పారదర్శకత పాటిస్తూ, వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిని తిరుపతి, సర్పంచుల పూర్వ అధ్యక్షులు అనంతరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ అండ

- 50 కిలోల బియ్యం పంపిణీ



వీణవంక,నవంబర్ 11(ప్రజాజ్యోతి) ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తడిగొప్పుల సురేష్ (30) అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్నముదిరాజ్ సభ్యులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం దాతల సహకారంతో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాచాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుతం కరీంనగర్‌లో నివాసం ఉంటున్న ఇనుకొండ సూర్యనారాయణరెడ్డి ప్రతి ఆరు నెలలకు ఫౌండేషన్‌కు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆ మొత్తంతోనే బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొలిపాక రామస్వామి, ఉపాధ్యక్షుడు గోనెల పెద్దన్న ముదిరాజ్, పల్లెర్ల కిరణ్ గుప్తా, 9వ వార్డు సభ్యుడు గంధం ప్రశాంత్, దూలం సురేష్, నిమ్మల సమ్మన్నముదిరాజ్, కర్రె శ్రీనివాస్, బండారి సందీప్ చారి తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల (టి జీ ఓ) సంఘ రాష్ట్ర అధ్యక్షులు,ఉద్యోగ సంఘాల కన్వీనర్ జిల్లా పర్యటన

- టి జీ ఓ ఉద్యోగుల జిల్లా స్థాయి సభ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 11 ప్రజాజ్యోతి తేదీ 13(శుక్రవారం)నాడు టి జీ ఓ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు మరియు జనరల్ సెక్రటరీ శ్రీ శ్యామ్ తదితర రాష్ట్ర స్థాయి నాయకులు టి జీ ఓ అసోసియేషన్ నిర్వహించే ఉద్యోగుల సాధారణ సమావేశానికి సిరిసిల్ల కు వస్తున్నారని ఆ శాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ జబీ మరియు సాగర్ తెలిపారు. ఉద్యోగుల హక్కులు, తదితర సమస్యలు, తదితర డిమాండ్లను చర్చించి సిరిసిల్ల జిల్లా నుండే రాష్ట్ర స్థాయిలో చేపట్టే మరో ఉద్యమానికి తీ ర్మానాలు నిర్ణయిస్తారని తెలిపారు కావున సిరిసిల్ల జిల్లాలోని ఉద్యోగులు / అధికారులు, మరియు టి జీ ఈ జాక్ లో భాగమైన తదితర ఉద్యోగ సంఘాల నాయకులందరూ శుక్రవారం నాటి సమావేశానికి బైపాస్ రోడ్ లోని రేణుకా దేవీ హాల్ లో నిర్వహించే సభకు భారీగా తరలి రావాలని పిలుపివ్వడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి నాయకులు మరియు సిరిసిల్ల జిల్లాలోని అన్ని సంఘాల నాయకులు మరియు కొందరు అధికారులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరువుతారని తెలిపారు.

గొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో డిజిటల్ స్మార్ట్ క్లాస్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజా జ్యోతి) గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌ను గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్, మండల విద్యాధికారి కృష్ణహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు డిజిటల్ విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్మార్ట్ క్లాస్ ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు మరింత సులభంగా, ఆసక్తికరంగా అర్థమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సర్పంచ్ దంపతుల సన్మానం



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

బొప్పాపూర్ , ధూమాల లో ప్రైమారి స్కూల్ లో డిజిటల్ క్లాస్ రూమును ప్రారంభించిన ...సర్పంచలు



ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని దోమల, బొప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రైమరీ స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూమ్ లను సర్పంచ్ లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, శరవిందు ఎం ఈ ఓ కృష్ణ హరి వార్డ్ మెంబెర్ మంగ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు బావికాడ రామచంద్రం ,తిరుపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

► బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు





కరీంనగర్ రూరల్,నవంబర్ 11,(ప్రజాజ్యోతి): ఈ నెల 18న కేంద్ర హోంశా ఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్ష మందితో మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు పిలుపునిచ్చారు.కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ లో ఓ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ, ఈ నెల 18న నిర్వహించనున్న మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి యువకులు,మేధావులు,మహిళలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై ప్రజల్లో అవగాహన కల్పించడమే మహా పాదయాత్ర లక్ష్యమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ దూడం శ్రీనివాస్,కూర అమరేందర్ రెడ్డి, దూడం రమేష్, కమలాకర్ రెడ్డి, ఓదేలు, సునీల్, రాజిరెడ్డి, శ్రవణ్ రెడ్డి, సంజీవ్, ప్రదీప్ రెడ్డి, ఆంజనేయులు, అనిల్, మనోజ్, ఎండి అఫ్రోజ్, అరవింద్, సుధాకర్, మోహన్, హరికృష్ణ రాజు, శ్రీనివాస్ గౌడ్, వినయ్ శేఖర్, అజయ్, రమేష్, శ్రీనివాస్, చందు, మారుతి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

• విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం



ఇల్లందకుంట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్య యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ (విశ్రాంత ఉపాధ్యాయుడు), మండల విద్యాధికారి కె. రాములు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తస్లీ మ్ నజ్మీన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె. రాములు నా యక్, ప్రధానోపాధ్యాయురాలు తస్లీమ్ నజ్మీన్ మాట్లాడుతూ విద్యే మనిషికి నిజమైన బలమని, జ్ఞానార్జనతో దేశ పురోగతికి, సమాజ అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. తలవంచి పు స్తకం చదివితే అదే పుస్తకం సమాజం లో తలెత్తుకుని జీవించే స్థాయికి తీసుకెళ్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, పాఠశాలకు, తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని సూ చించారు.ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడు తూ 2011 సంవత్సరం నుంచి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, సమాజంలోని పేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ నాయకుల జయంతి, వర్ధంతి సం దర్భంగా వ్యాస రచన, క్రీడా, ప్రతిభా పోటీలు నిర్వహిస్తూ వారి ఆశయాలను విద్యార్థులకు పరిచయం చేసి, వారిలో స్ఫూర్తిని నింపేందుకు కృషిచేస్తున్నామని వివరించారు.మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంటకు చెందిన ఎం. రచన, ద్వితీయ స్థానంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), ఇల్లందకుంటకు చెందిన పి. నాగలక్ష్మి నిలిచారు. వీరికి శంకర్ నారాయణ నిఘంటువులతో పాటు జ్ఞాపికలు అందజేశారు. కన్సొలేషన్ బహుమతులుగా బి. రక్షిత, ఎం. అక్షయ్, ఎం. సహస్ర, కె. రితిక్, డి. కావ్యశ్రీ, బి. నితిన్, ఎం. అక్షయ్, డి. రితికలకు శంకర్ నారాయణ నిఘంటువులు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు కె. జయప్రకాష్, సిహెచ్. వేణు, కె. సత్యం, జె. రాధిక రాణి, మండల ఉపాధ్యాయులు ఎస్. అనసూయ, ప్రేమ్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

గొర్రెల దొంగతనం కేసును ఛేదించిన కోనరావుపేట పోలీసులు

♦ ఇద్దరు నిందితుల అరెస్ట్.. 11 గొర్రెలు స్వాధీనం.. మరో నిందితుడు పరారీలో



కోనరావుపేట, నవంబర్. 11(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గొర్రెల దొంగతనం ఘటనకు సంబంధించి కోనరావుపేట పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 11 గొర్రెలను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మల్కపేట గ్రామానికి చెందిన ఎక్కాల దేవి నాగరాజు,తండ్రి లింగయ్యకు చెందిన గొర్రెల మంద నుంచి గుర్తుతెలియని వ్యక్తులు మొత్తం 44 గొర్రెలను దొంగిలించారు. ఈ ఘటనపై బాధితుడు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై బి. రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితులను గుర్తించి, బుధవారం నాడు దండుగల రాజు, తండ్రి రాములు, మల్కపేట గ్రామం, గామ మహేష్, తండ్రి నారాయణ, శివంగాలపల్లి గ్రామానికి చెందిన వారిని అదుపులోకి తీసుకున్నామని. వారి వద్ద నుంచి 11 గొర్రెలను స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ బి రామ్మోహన్ గౌడ్, తెలిపారు.ఈ ఘటనలో మరో నిందితుడు శేఖర్ పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని కోనరావుపేట పోలీసులు తెలిపారు.

గొల్లపల్లి పాషం నారాయణ రెడ్డికి ఎల్వోసీ మంజూరు

♦ గ్రామ సర్పంచ్ కొండ రమేష్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలానికి చెందినగొల్లపల్లి గ్రామానికి చెందిన పాషం నారాయణ రెడ్డి వారం రోజుల క్రితం గుండె శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ నేపథ్యంలో ఆయన వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,20,000 (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మంజూరు చేయించి అందజేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషిచేసిన ఎమ్మెల్యే కేటీఆర్ కి, రాష్ట్రముఖ్యమంత్రికి గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మరియు పాషం నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ దార సురేష్



ఇల్లందకుంట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇల్లందకుంట గ్రామంలోని 1వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ దార సురేష్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైనేజీ నిర్మాణ పనులకు ముగ్గు పోశారు.సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డుల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.1వ వార్డు సభ్యురాలు గోలి పవిత్ర–రవికిరణ్, ఉపసర్పంచ్ రంజిత్, వార్డు సభ్యులు పరమేశ్వర్, దయ్యాల రంజిత్, గ్రామస్తులు రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సమ్మి రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భీమారం ఎంపీడీఓగా వేముల విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

భీమారం, నవంబర్ 11 ప్రజా జ్యోతి భీమారం మండల నూతన ఎంపీడీఓగా శ్రీమతి వేముల విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధికారికంగా విధుల్లో చేరారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు.నూతన ఎంపీడీఓకు మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానేత దేశిని చిన్న మల్లయ్య

- మాజీ ఎమ్మెల్యే 9వ వర్ధంతి సందర్భంగా ఘనంగా సంస్మరణ సభ.. పూలమాలలతో నివాళులర్పించిన నాయకులు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 11 ప్రజా జ్యోతి: కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన 9వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్‌లో మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిని చిన్న మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన దేశిని చిన్న మల్లయ్య సర్పంచిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించి, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలందించారని గుర్తుచేశారు. ముఖ్యంగా కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు సాగించారని పేర్కొన్నారు. పదవులు, రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలనే తన సమస్యలుగా భావించి పనిచేసిన ప్రజానాయకుడని కొనియాడారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశిని చిన్న మల్లయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల కోసం చేసిన సేవలు, కార్మికుల హక్కుల కోసం సాగించిన ఉద్యమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనంతరం పలువురు నాయకులు, అభిమానులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నరసయ్య, సాంబయ్య, సర్వాయి పాపన్న రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్, పడాల కొమురయ్య, రైతు సంఘం నాయకులు మునిమడుగుల మల్లన్న, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆది శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి పై సీఎం రేవంత్ రెడ్డి ఆరా..

- ఆది శ్రీనివాస్ తో ఫోన్ మాట్లాడి విషయం అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





వేములవాడ, నవంబర్, 11: ప్రజా జ్యోతి. వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం ఇప్పపల్లిలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాలికి గాయమైంది. ఓ కార్యక్రమానికి హాజరైన సమయంలో ఫ్లెక్సీ బాండ్ కాలికి అంటుకోవడంతో నొప్పి కలగగా, వెంటనే వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాండ్‌ను తొలగించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఫోన్‌లో ఆది శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

- ఎల్‌నినో ప్రకృతి విపత్తు.. రైతులంతా సహకరించాలి – ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 11 ప్రజా జ్యోతి: ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి, ఎండ తీవ్రత పెరిగి సాగునీటి కొరత ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టిసారించాలని రాష్ట్రప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సూచించారు. ఎల్‌నినో ఒక ప్రకృతి విపత్తు అని, ఈ పరిస్థితులను ఎదుర్కోవడంలో రైతులందరూ సహకరించాలని కోరారు. పెద్దపల్లి మండలంలోని బొంపల్లి, మెరపల్లి, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి, కనగర్తి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రోజుల్లో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి సాగు నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఏటా సాగు చేసే వరి పంటకే పరిమితం కాకుండా నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో ప్రకృతి విపత్తు అయినప్పటికీ ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో రాజకీయాలకు తావులేకుండా రైతులు, ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎలిగేడు మండల పరిషత్ సమావేశం

ఎలిగేడు నవంబర్ 11(ప్రజా జ్యోతి) మండల పరిషత్ సమావేశం ఈనెల 12 గురువారం రోజున ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర రావు బుధవారం ఒక ప్రకటన తెలిపారు .సమావేశానికి ప్రజాప్రతినిధులు మండల పరిధిలోని సర్పంచులు మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. మండల పరిధిలోని అభివృద్ధి పనులు తదితర విషయాలపై సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు..

- లబ్ధిదారులను బెదిరిస్తూ ఒక్కో ఇంటికి రూ.లక్ష డిమాండ్
- కలెక్టర్ కి వినతి పత్రం న్యాయం చేయాలని 17వ వార్డు ప్రజల విజ్ఞప్తి



జమ్మికుంట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులను కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్ల పేరుతో వేధిస్తున్నారని వార్డు ప్రజలు ఆరోపించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన 27 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులను బెదిరిస్తూ ఒక్కో ఇంటికి రూ.లక్ష చొప్పున డబ్బులు డిమాండ్ చేస్తున్నారని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే గృహ పథకంలో కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించడం అన్యాయమని, దీని వల్ల నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఓ రిటైర్డ్ ఉద్యోగి కూడా ఉన్నట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ఈ విషయాన్ని సంబంధిత పోలీసు టాస్క్‌ఫోర్స్ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, లబ్ధిదారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత పేద కుటుంబాలకు న్యాయం చేయాలని 17వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు

స్నేహమంటే ఇదేరా..! ఆపదలో ఆదుకున్న బాల్యమిత్రులు

- చికిత్స కోసం రూ.32,500 అందజేత.. గ్రామ దాతల నుంచి మరో రూ.50 వేలు.. మొత్తం రూ.82 వేల ఆర్థిక సాయం



ముస్తాబాద్: నవంబర్ 11 (ప్రజా జ్యోతి): ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచి బాల్యమిత్రులు తమ స్నేహబంధాన్ని మరోసారి చాటుకున్నారు. సంపత్సరాలు గడిచినా చిన్ననాటి స్నేహాన్ని మరువకుండా కష్టకాలంలో ఆపన్నహస్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు వేముల నారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం కరీం నగర్ లో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొనడంతో కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరారు. ఈ విషయం తెలుసుకున్న గూడెం ఉన్నత పాఠశాలలో 1975 బ్యాచ్‌కు చెందిన నారాయణ గౌడ్ బాల్యమిత్రులు స్పందించి, ఆయన వైద్య చికిత్స నిమిత్తం రూ.32,500 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆవునూర్ గ్రామానికి చెందిన పలువురు దాతలు కూడా మానవతా దృక్పథంతో స్పందించి మరో రూ.50 వేల విరాళాన్ని సమకూర్చారు. దీంతో ఇప్పటివరకు మొత్తం రూ.82 వేల ఆర్థిక సహాయం అందింది. బాల్యమిత్రుడి కష్టాన్ని తమ కష్టంగా భావించి అండగా నిలిచిన 1975 బ్యాచ్ మిత్రులపై గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కాలం మారినా, వయసు పెరిగినా చెరగని స్నేహానికి ఇదొక నిదర్శనమని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉపసర్పంచ్ నక్కల రాజు మాట్లాడుతూ.. నారాయణ గౌడ్ వైద్య చికిత్సకు మరింత ఆర్థిక సహాయం అవసరమని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ భీమేశ్వరాలయంలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం – ప్రారంభించిన ఆలయ ఈవో రమాదేవి





వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రముఖ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవి ప్రారంభించారు. ఈ కార్తీక మాస పర్వదినాలు 2026 నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 08వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00గంటల వరకు సుహాసినుల (ముత్తైదువుల) ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనంతో పాటు శ్రీ స్వామివారి దివ్య చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాధ, నూగురి నరేందర్, ఆలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన బొప్పాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి కూరగాయల కొమురయ్య ఘన సన్మానం



వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి. నూతనంగా నియమితులైన రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీ రాజన్నసిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూరగాయల కొమురయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకేసారి రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ప్రజలకు ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం, నూతన పింఛన్లు, రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వివిధ హోదాల్లో పనిచేస్తున్ననాయకులు, కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలుస్తూ, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను వాస్తవాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్, వేములవాడ పట్టణ మున్నూరు కాపు ఉమ్మడి సంఘం అధ్యక్షులు ఇప్పపూల అజయ్, చింతపంటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు ఏఐ శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

- ఇల్లందకుంటలో ఉచిత ఏఐ శిక్షణ కేంద్రం ప్రారంభించిన పాడి ఉదయానంద్ రెడ్డి



ఇల్లందకుంట, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఇల్లందకుంటలో ఉచిత కృత్రిమ మేధస్సు (ఏఐ) శిక్షణ కేంద్రాన్ని యాప్‌టీవీ, టూరిటో సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓ పాడి ఉదయానంద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతకు ఏఐ సాంకేతికతపై ఉచిత శిక్షణ అందించనున్నారు. పాడి ఉదయానంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం వేగంగా కృత్రిమ మేధస్సు సాంకేతికత వైపు అడుగులు వేస్తోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. దేశ జనాభాలో 60 శాతానికి పైగా యువత ఉన్నారని, వారికి ఏఐపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. ఏఐ సాంకేతికత కేవలం పెద్ద నగరాలు, ఐటీ ఉద్యోగాలకే పరిమితం కాకూడదని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతకు సైతం అందుబాటులో ఉండాలన్నారు. విద్య, ఉద్యోగాలు, వృత్తి నైపుణ్యాలు, వ్యాపారం, ఆరోగ్యం,వ్యవసాయం,మీడియా తదితర రంగాల్లో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. విద్యార్థులు ఏఐ సాధనాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఇల్లందకుంటలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు పరామర్శ



ధర్మారం, నవంబర్ 11:(ప్రజా జ్యోతి న్యూస్): మండలంలోని వివిధ గ్రామాల్లో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బుచ్చయ్యపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల వంశీక నరేష్‌కుటుంబసభ్యులను పరామర్శించారు.అదేవిధంగా నందిమేడారం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ లడ్డు తండ్రి కేశవరెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ సామల నాగభూషణం సోదరుడు సామల మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు,డీసీసీ కార్యదర్శి కొత్త నర్సింహులు, సీనియర్ నాయకులు చింతల ప్రదీప్ రెడ్డి, పోలుదాసరి సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు సతీశ్, కొత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య,చొప్పుదండి మల్లేశం , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కురిక్యాలలో 'ఖేత్ బచావో అభియాన్' సదస్సు





గంగాధర 11/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): నేల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, భూసారం తగ్గకుండా భవిష్యత్ తరాలకు సైతం ఆరోగ్య కరమైన నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్త విజయ్ పిలుపునిచ్చారు. బుధవారం గంగాధర మండలం కురిక్యాల పీఏసీఎస్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ కడారి రేణుకా – కనకయ్య, వ్యవసాయాధికారి ఆర్. శ్రీనివాస్, ఏఈఓ వెంకట్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల భద్రతకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ



ధర్మారం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): గీత కార్మికుల ప్రాణ రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ధర్మారం మండల కేంద్రంలోని ఎల్లమ్మదేవాలయం వద్ద గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనర్ జాగిరి అంజయ్య గౌడ్ కార్మికులకు కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కిట్లను సరైన పద్ధతిలో ఉపయోగించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కిట్లు గీత కార్మికుల భద్రతకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రతినిధి దినేష్, ధర్మారం గౌడ సంఘం అధ్యక్షుడు పాలకుర్తి రాజేశం గౌడ్, ఉపాధ్యక్షుడు తొడేటి తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు గాజుల రాజు గౌడ్, వార్డు సభ్యులకు ఫోరం మండల అధ్యక్షులు బొమ్మగాని సతీష్ గౌడ్, నాయకులు తొడేటి రాజలింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ప్రముఖులకు ఆహ్వానం



ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్న ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, సిద్ధోగం పండుగకు హాజరుకావాలని గౌడసంఘం ఆధ్వర్యంలో ప్రముఖులకు ఆహ్వానపత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, రాజన్నసిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరస కృష్ణహరి, తదితరులను కలిసి ఆహ్వాన పత్రికలు అందించారు.

మర్రిచెట్టు నీడలో పేకాట.. పోలీసుల మెరుపు దెబ్బ

- రెడ్డిపల్లి శివారులో పేకాట స్థావరంపై దాడి.. ఐదుగురు అరెస్ట్, ఏడుగురు పరార్!
- రూ.39,940 నగదు, 5 సెల్‌ఫోన్లు, 5 బైక్‌లు, 2 కార్లు స్వాధీనం





వీణవంక, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) మర్రిచెట్టు నీడలో సాగుతున్న పేకాట జోరుకు వీణవంక పోలీసులు బ్రేక్ వేశారు. పక్కా సమాచారంతో కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులోని వాగు ఒడ్డున మర్రి చెట్టు కింద నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పట్టుబడగా, మరో ఏడుగురు పోలీసుల కంటపడకుండా పరారయ్యారు. వీణవంక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐ ఆవుల తిరుపతి వివరాలు వెల్లడించారు. పట్టుబడిన వారిలో వీణవంకకు చెందిన బొంగోని రాజు, హుజూరాబాద్‌కు చెందిన ముద్దంకుల వెంకటేష్, ఓదెల మండలం శానగొండకు చెందిన మోటం మొగిలి, ఓదెలకు చెందిన చిర్ల రమేష్, మల్లారెడ్డిపల్లికి చెందిన బుర్ర రమేష్ ఉన్నట్లు తెలిపారు. పోలీసుల రాకను గమనించిన వీణవంకకు చెందిన రెడ్డిమల్ల రాజు, ముజరాబాద్‌కు చెందిన ఆకునూరి అభి, పీట్ల శంకర్, పీట్ల వెంకటేష్, పీట్ల మధుగౌడ్, ఓదెలకు చెందిన మోటం అజయ్, చెర్ల అశోక్ పరారైనట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో రూ.39,940 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పేకాటతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని, అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి

- వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలి : పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్



ఇల్లందకుంట, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలంలోని వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జమ్మికుంట ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ అనుబంధ పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్ మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణం, మండలంతో పాటు ఇల్లందకుంట మండల పరిధిలోని పలు వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పర్మిట్ రూముల పేరుతో నిబంధనలకు మించి బార్లను తలపించే విధంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే లైసెన్స్ ఒకరి పేరు మీద ఉండగా, మరొకరు అంతర్గతంగా వైన్ షాపులను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వైన్ షాపుల యాజమాన్యాలపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన షాపుల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి లోకి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి పిలుపు



ఇల్లందకుంట, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): ఓటరు సమగ్ర సవరణ జాబితా (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు, యువత భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి కోరారు. బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కార్యదర్శి సంపెల్లి సంపత్‌రావు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ, బీజేపీని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి బీజేపీపై విమర్శలు చేస్తోందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి తిప్పికొట్టేందుకే కరీంనగర్‌లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్నికోల్పోయినకాంగ్రెస్ పార్టీ మనుగడ కోసం ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయాలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగిలే ప్రభాకర్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, చింతల ఐలయ్య, మద్ది శ్రీనివాస్, కొక్కుల దేవేందర్, ఆసల సుధాకర్, ఉప్పు దుర్గయ్య, తుపాకుల సతీష్, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, మట్ట పవన్ రెడ్డి, దేవునూరి లచ్చన్న, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, చిట్ల శ్రీనివాస్, జోడు సంపత్, వడ్లకొండ జలపతి, మద్దూరి మల్లేష్, బెల్లం హరీష్, కనుమల్ల రాయమల్లు, చీపతి శ్రీకాంత్, రావుల అశోక్, శనిగరపు శ్రవణ్, కండె స్వామిదాస్, కొత్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

వేములవాడ ఈవో కి కొండగట్టు అంజన్న ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



వేములవాడ,నవంబర్,11:ప్రజాజ్యోతి. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం (కొండగట్టు)లో త్వరలో జరగనున్న 'చందనోత్సారణ (చందనం తొలగింపు) – మహా సంప్రోక్షణ' మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం (వేములవాడ) ఈవో ఎల్. రమాదేవి కి కొండగట్టు దేవస్థానం అధికారులు ఘనంగా అందజేశారు. కొండగట్టు ఆలయ ఏఈఓ హరిహరనాథ్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు లక్ష్మణ ప్రసాద్ వేములవాడలో ఈవో రమాదేవిని కలసి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవా లకు ఆహ్వానించారు. ఉత్సవాల వివరాలు: స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం కార్తీక శుద్ధ షష్ఠి, తేదీ: 15-11-2026 (ఆదివారం) నుండి 20-11-2026 (శుక్రవారం) వరకు శ్రీశ్రీశ్రీ జీయర్ స్వాములవారి దివ్యసమక్షంలో మహా వైభవంగా ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. 60 సంవత్సరాల తర్వాత విశేష ఘట్టం గత 60 ఏళ్లుగా స్వామివారి మూలమూర్తిపై పేరుకుపోయిన చందనాన్ని తొలగించే (చందనోత్సారణ) ప్రక్రియ, అనంతరం మహా సంప్రోక్షణ మహోత్సవం నిర్వహించనున్నారు. జపాలు, హోమాలు: తేదీ 15-11-2026 నుండి 20-11-2026 వరకు క్షేత్రంలో విశేష హోమాలు, జపాలు, వేద పారాయణాలు జరుగుతాయి. దర్శనాల వివరాలు: చందనోత్సారణ ప్రక్రియ జరుగుచున్నందున ఉత్సవాల సమయంలో మూలమూర్తి దర్శనం ఉండదు. తేదీ: 20-11-2026 (శుక్రవారం) ఉదయం 9:57 గంటలకు శ్రీశ్రీశ్రీ జీయర్ స్వాములవారిచే కుంభ ప్రోక్షణ, మహా సంప్రోక్షణ పూర్తయిన అనంతరం శ్రీస్వామివారి నిజరూప దర్శనం ప్రారంభమవుతుంది. భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం 29-12-2026 (మంగళవారం) వరకు అంటే మొత్తం 40 రోజుల పాటు అందుబాటులో ఉంటుంది. ఈ పవిత్ర మహోత్సవంలో భక్తులందరూ విశేషంగా పాల్గొని శ్రీ అంజనేయస్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు కోరారు.

కోరుట్లలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- - మున్సిపల్ పాలకవర్గానికి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. రఫీ డిమాండ్



కోరుట్ల,నవంబర్ 11 ప్రజాజ్యోతి భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జ్ఞాపక విగ్రహాన్ని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయకపోవడం ముస్లిం సమాజం పట్ల విపక్ష చూపినట్లేనని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. రఫీ అన్నారు. బుధవారం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతు కోరుట్ల పట్టణంలో పలువురు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటికీ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మౌలానా ఆజాద్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యాభివృద్ధి, జాతీయ సమైక్యత, మత సామరస్యం కోసం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఆయన జయంతి కంటే ముందే కోరుట్లలో జ్ఞాపక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి అబ్దుల్ వాజిద్, హఫీజ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య, సహాయ కార్యదర్శులు మహమ్మద్ నిజాం, అబ్దుల్ రహీం, కోశాధికారి ముజాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పంటల ఎంపికలో మార్పు రావాలి

► జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్





కొడిమ్యాల, నవంబరు 11,(ప్రజాజ్యోతి): భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటల సాగులో మార్పులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ సూచించారు. బుధవారం మండలంలోని డబ్బు తిమ్మయపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో మొక్కజొన్న, పెసర, మినుములు, శనగలు, నువ్వులు వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. వరి పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్ని భూసారం పెంచుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, పూలతోటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని ఉద్యానవన అధికారి మంజువాణి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సురకంటి లావణ్య, ఏఈఓ తేజస్విని,అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యంలో విద్యార్థులదే కీలకపాత్ర

► ఎన్ఎస్ఎస్ శిబిరంలో మద్యం, గంజాయిపై అవగాహన





కొడిమ్యాల, నవంబరు 11,(ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు సామాజిక విలువలు పాటిస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని కాకతీయ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకశాల సాంబశివరావు సూచించారు. బుధవారం మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతకాల ప్రత్యేక శిబిరం ఆరో రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్లు గ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.అంతకుముందు మద్యం, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. పీడీ బూట్ల రాజమల్లయ్య వినియోగదారుల హక్కులపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్,అధ్యాపకులు నర్సయ్య,తిరుపతి,సుమన్ పాల్గొన్నారు.

అక్రమ నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

- 5 లీటర్ల గుడుంబా స్వాధీనం

సారంగాపూర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)





అక్రమంగా నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నమహిళ అరెస్ట్ – 5లీటర్ల నాటు సారా స్వాధీనం.సారంగాపూర్ మండలంలోని వడ్డెర కాలనీలో అక్రమంగా నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, ఈ రోజు 11-11-2026 సారంగాపూర్ ఎస్.ఐ. ఆఫ్ పోలీస్ పి. గీత తన సిబ్బందితో కలిసి వడ్డెర కాలనీ గ్రామానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన గుర్రం చిన్న లక్షి , భర్త లక్ష్మణ్, వయస్సు 54 సంవత్సరాలు, కులం వడ్డెర, ఇంటి వద్ద తనిఖీ చేయగా, ఆమె గుడుంబ తయారుచేస్తూ అమ్ముతున్నట్లు గమనించి ఆమె ఇంటి వద్ద తనికి చేయగా 5 లీటర్ల నాటు సారా లభించింది. దాని విలువ సుమారు రూ.2,000/-గా అంచనా వేయబడింది.అనంతరం ఇద్దరు పంచుల సమక్షంలో నిందితురాలిని విచారించగా, గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులకు అక్రమంగా నాటు సారా విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు వెల్లడించింది. దీంతో నాటు సారాను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సారంగాపూర్ పోలీసులు ప్రజలకు తెలియజేయునది ఏమనగా, అక్రమంగా నాటు సారా తయారు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా కొనుగోలు చేయడం చట్టరీత్యానేరం.ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరడమైనది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

■ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





గొల్లపల్లి నవంబర్ 11 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట ఆత్మకూరు గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచులు రావడం సంతోషకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి ఆత్మకూరు గ్రామ సర్పంచ్ దమ్మన్నపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని అన్నారు 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మేమే రాజులం మేమే మంత్రులం అన్న చందంగా వ్యవహరించారని అన్నారు బీఆర్ఎస్ పాలను గమనించిన ప్రజలు మార్పు కోరి ప్రజా ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని మంత్రి తెలిపారు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంతో పాటు రేషన్ కార్డుల పై సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు మంత్రి తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు రెండు గ్రామాల ప్రజల సర్పంచులు అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నామని మంత్రి తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి తన వంతుగా 100 శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని మంత్రి తెలిపారు అంతకు ముందు గొల్లపల్లి మండలం రంగధాంపల్లి గ్రామంలో నర్మెట్ల మౌనిక మహేష్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు రంగధాంపల్లి గ్రామానికి చెందిన ఎద్దు శంకరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శంకరయ్యను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు ఈకార్యక్రమంలో గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీమా సంతోష్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి మాజీసింగల్ విండో చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, రంగదాంపల్లి సర్పంచ్ అనిల్ తో పాటు గొల్లపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

- ప్రతి చిన్నారికి విద్య అందించాలన్నదే మౌలానా ఆజాద్ ఆశయం
- ఆర్డీవో జీవాకర్ రెడ్డి, టీఎన్జీవో నాయకుడు మహమూద్





కోరుట్ల, నవంబర్ 11, ప్రజాజ్యోతి:తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్డీవో జీవాకర్ రెడ్డి, టీఎన్జీవో నాయకుడు మహమూద్ లు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి విద్య అందాలనే గొప్ప లక్ష్యాన్ని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆనాడే బలంగా చాటిచెప్పారని కొనియాడారు. విద్య సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగుల నరేష్, ఇన్ చార్జి ప్రిన్సిపాల్ నటరాజ్, హెడ్ మాస్టర్ అబ్దుల్ బారి, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిదుల్ అహద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ ఫసీ ఉద్దీన్ షకీల్, కోరుట్ల అధ్యక్షులు హమీదుల్లా ఖాన్, కార్యదర్శి ఆమీర్ సోహెల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా ఆజాద్ ఆశయాలే సమాజ ప్రగతికి మార్గదర్శకం





- - మౌలానా ఆజాద్ ఆశయాల సాధనే మన లక్ష్యం
- - విద్య, సామాజిక న్యాయం, మత సామరస్యానికి ఆయన జీవితం ఆదర్శం
- - జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనా

రిటీ విభాగం చైర్మన్ ఎం.ఏ. నయీమ్

కోరుట్ల, నవంబర్ 11 ప్రజాజ్యోతి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మన్ ఎం.ఏ. నయీమ్ పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ మైనారిటీ విభాగం జాతీయ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ఆదేశాల మేరకు నయీమ్ ఆధ్వర్యంలో కోరుట్లలోని నౌనిహాల్ ఉర్దూ మీడియం హైస్కూల్‌తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని, పేద, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని అన్నారు. మత సామరస్యం, జాతీయ సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వం మౌలానా ఆజాద్ ఆశయాలని, వాటి సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్, రిజ్వన్, వాసిద్, సోగ్రాబీ, అబ్దుల్ రహీం, తెడ్డు విజయ్, ముజీబుర్ రహమాన్, రిహన్, ఫెరోజ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జీవన్‌రెడ్డి పరామర్శ



రాయికల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) మండలంలోని మైతాపూర్, అయోధ్య, సింగరావుపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. మైతాపూర్‌కు చెందిన సంతోష్‌రెడ్డి, అయోధ్యకు చెందిన ప్రసాద్, సింగరావుపేటలో రాజన్న మనవరాలు మృతి చెందడంతో ఆయా కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు



కోరుట్ల,నవంబర్ 11 ప్రజాజ్యోతి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు కొరడా ఝళిపించారు. కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు పలు కిరాణా, సూపర్ మార్కెట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన ఇంటి యజమానికి రూ.9,500 జరిమానా విధించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోని వ్యాపారులకు నోటీసులు ఇచ్చి వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానాలతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వ్యాపారులు తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా విభజించి మున్సిపల్ వాహనాలకు అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎస్‌డబ్ల్యూఎం–2026 చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, జవాన్లు నవీన్, చంద్రప్రకాష్, జగళ్ల రమేష్, రాజుతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన మెట్‌పల్లి విద్యార్థి



మెట్‌పల్లి, నవంబర్ 11,ప్రజా జ్యోతి: పట్టణానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్ బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బీ.ఫార్మసీ)లో విశేష ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) ఇటీవల ప్రకటించిన బీ.ఫార్మసీ చివరి సంవత్సరం ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడంతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించి గోల్డ్ మెడల్‌ను సొంతం చేసుకున్నాడు. విద్యా రంగంలో పట్టుదల, కృషి, అంకితభావంతో చదివి యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ చాటడం పట్ల మెట్‌పల్లి పట్టణానికి చెందిన విద్యావంతులు, మేధావులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. మహ్మద్ ఇమ్రాన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా తన ప్రతిభతో ఉన్నత విద్యకు సంబంధించి ఫార్మ్–డీ కోర్సులో ఉచిత సీటు కూడా సాధించడం విశేషం. ఒకవైపు బీ.ఫార్మసీలో గోల్డ్ మెడల్ సాధించడం, మరోవైపు ఉన్నత విద్యకు ఉచిత సీటు పొందడం ఆయన విద్యా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ.. మహ్మద్ ఇమ్రాన్ సాధించిన విజయం మెట్‌పల్లి పట్టణంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫార్మసీ రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తన విద్యానైపుణ్యంతో సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

కోరుట్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిలిచిన రిజిస్ట్రేషన్లు

- - సిబ్బంది కొరతతో ప్రజలకు ఇక్కట్లు - నిరాశతో వెనుదిరిగిన వినియోగదారులు

కోరుట్ల, నవంబర్ 11 ప్రజాజ్యోతి కోరుట్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిబ్బంది సెలవుల్లో ఉండటం, సబ్‌రిజిస్ట్రార్ సమావేశానికి వెళ్లడంతో కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు జరగలేదు. ఈరోజు డాక్యుమెంట్లు సమర్పించవద్దని ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ దాక్యుమెంట్ రైటర్లకు సూచించినట్లు సమాచారం. దీంతో రిజిస్ట్రేషన్ల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పనులు కాక నిరాశతో వెనుదిరిగారు. సిబ్బంది కొరతను అధిగమించి రిజిస్ట్రేషన్ సేవలు నిరంతరాయంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

పదేళ్ల నీటి సమస్యకు పరిష్కారం

- 24 గంటల్లోనే బోరు వేయించి మోటారు ఏర్పాటు చేసిన సర్పంచ్ పర్స రమేష్



బుగ్గారం, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలోని బెయేర్లెబా చర్చ్ ఆఫ్ గాడ్‌లో గత పదేళ్లుగా నెలకొన్న నీటి సమస్యకు గ్రామ సర్పంచ్ పర్స రమేష్ పరిష్కారం చూపారు. చర్చిలో నీటి ఇబ్బందులు ఉన్నాయని క్రైస్తవ కుటుంబ సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన 24 గంటల్లోనే బోరు వేయించి, మోటారు ఏర్పాటు చేయించారు. దీంతో చర్చిలో నీటి సమస్య తీరింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన సర్పంచ్ పర్స రమేష్‌తో పాటు ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు క్రైస్తవ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్య, నంది తిరుపతి, రాజాగౌడ్, శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, పాస్టర్ జి. లాజర్, సంఘ పెద్దలు చీపెల్లి పోచమల్లు, ఇనగంటి గంగయ్య, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఆటో బోల్తా పడి మహిళ మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.. మృతురాలి కోడలు ఫిర్యాదుతో కేసు నమోదు



మెట్‌పల్లి, నవంబర్ 11, ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ సమీపంలోని వెల్లుల్ల రోడ్డుపై బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ ఆటో బోల్తా పడిన ఘటనలో మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన నాగెల్లి లస్మవ్వ (62) తన కోడలు నాగెల్లి లక్ష్మి (37)తో కలిసి బుధవారం పని నిమిత్తం మెట్‌పల్లికి వచ్చారు.పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు మెట్‌పల్లి కొత్త బస్టాండ్ సమీపంలోని బండలింగాపూర్ ఆటో స్టాండ్ వద్ద ఏపి –15–వై –9795 నంబర్ గల ఆటో ఎక్కారు. అదే ఆటోలో బండలింగాపూర్‌కు చెందిన కోరే మల్లు, ముద్దుల చిన్నరాజుతో పాటు మరికొందరు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం సుమారు 4:10 గంటల సమయంలో వెల్లుల్ల రోడ్డులోని దుర్గ వెల్డింగ్ షాప్ సమీపానికి చేరుకోగానే ఆటో డ్రైవర్ మూదం లింగం అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కకు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నాగెల్లి లస్మవ్వ రోడ్డుపై పడగా, ఆటో ఆమెపై పడటంతో ముఖం, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. అదే ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముద్దుల చిన్నరాజు, కోరే మల్లు తల, చేతులకు గాయాలయ్యాయి.ఘటనపై మృతురాలి కోడలు నాగెల్లిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపినారు.